
# యువకుడి బలవన్మరణం

**చిన్నశంకరంపేట,మార్చి 16,ప్రభాతవార్త:**
తల్లిదండ్రులు మందలించారనే మనస్థాపంతో యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండల పరిధి ధర్పల్లిలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన శ్యామల,నెల్లూరు కుమారుడు మింటు(16), చదువు మానేసి జులాయి గా తిరుగుతుండేవాడు. గత కొంత కాలంగా మింటూ మద్యానికి బానిసై గ్రామస్తులతో తరచూ గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం నాడు రాత్రి ఇంట్లో గోడవపడగా తల్లిదండ్రులు మింటును మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన మింటూ గ్రామ శివారులోని సాయమ్మకుంట లో దూకి బలవన్మరణం పాల్పడ్డాడు. మృతుని తల్లి శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త


# బీజేపీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం : ఎంపీ బీబీ పాటిల్



కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బీబీ పాటిల్

**పెద్దశంకరంపేట, మార్చి16 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. శనివారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో పెద్దశంకరంపేట మండలం బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొట్టిముక్కుల, మద్దెలట్‌పల్లి, లక్ష్మాపూర్, ఇసుకపాయల తండా, కట్టెల వెంకటాపూర్ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు, పలువురు నాయకులు ఉదయశ్రీ సూర్యప్రకాష్, రమ్య అశోక్, కవిత రమేష్, సుభాష్, భాను, కొతనతపేట తాజా మాజీ ఉప సర్పంచి శ్రీశైలం, గొట్టిముక్కుల మాజీ సర్పంచి గంగారాం, మద్దెలట్‌పల్లి మాజీ ఎంపీటీసీ నర్సింలుతో పాటు పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 400 కు పైగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ గెలవడం ఖాయమన్నారు. గ్రామాలలో బూత్ స్థాయి వరకు కార్యకర్తలు, నాయకులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్, పత్రి రామకృష్ణ, శ్రావణ్ కుమార్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో తైబజార్ వేలం

### -పంచాయితీకి 4లక్షల 23వేల ఆదాయం

**పాపన్నపేట, మార్చి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతో తై బజార్ వేలం వేయడంతో పంచాయితీకి 4 లక్షల 23 వేల రూపాయల ఆదాయం సమకూరిందని పంచాయితీ ప్రత్యేక అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నయీంలు తెలిపారు. శనివారం పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో తాత్కాలిక దుకాణాలు, వాహనాల రుసుము వసూలు చేసుకునేందుకు వేలం నిర్వహించగా 4లక్షల 23వేల రూపాయలకు జకీర్ తైబజార్‌ను కైవశం చేసుకోగా గింజల మార్కెట్ నిర్వహణ కొరకు వేలం వేయగా దోమకొండ కిషన్‌రెడ్డి 12వేల రూపాయలకు వేలం పాడగా సరైన ధర రాకపోవడంతో వేలంను రద్దు చేసినట్లు వారు వివరించారు. గింజల వేలం పాటను అధికారుల సూచనల మేరకు మరో మారు వేలం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, తాజీ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, మాజీ ఉప సర్పంచ్ కలీం, కిషన్‌రెడ్డి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తాం

**-షెడ్యూల్ విడుదల చేయడంతో వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది**
**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మిక్కిలినేని మను చౌదరి**



విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
లోక్ సభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా షెడ్యూల్ విడుదల చేయడంతో వెంటనే మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మిక్కిలినేని మను చౌదరి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం అయన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈసీఐ షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాల్గో ఫేజ్‌లో మే 13న పోలింగ్ జూన్ 4 ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలలో6 9,61,361 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్‌ఆర్ఐ 27, సర్వీస్ ఓటర్ల 452 మంది ఉన్నారని తెలిపారు. మెదక్ లోక్ సభ పరిధిలో జిల్లాలో దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలు వస్తాయన్నారు. కరీంనగర్ లోక్ సభ పరిధిలో జిల్లాలోని హుస్నాబాద్ నియోజకర్గం, భువనగిరి లోక్ సభ పరిధిలో జనగామ నియోజకవర్గంలోని జిల్లాకు చెందిన 4 మండలాలు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్‌మిట్ట ఉన్నాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అర్వోలు, ఈసీఐ నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. జిలా్లలో జిల్లా ఎన్నికల అధికారి పరిధిలో పని చేయాలన్నారు. ఎన్నికల నోడల్ అఫీసర్స్ నియామకమై శిక్షణ కూడా ఇచ్చామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలతో ఉండే ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి డిస్ప్లే లేకుండాఇ 24 గంటలో తొలిగిస్తామన్నారు.పబ్లిక్ సంబంధించిన ప్రాపర్టీస్‌లలో 48 గంటలు, ప్రైవేటు ప్రాపర్టీలలో 78 గంటలలో తొలిగించాలన్నారు. ప్రారంభం కానీ ప్రభుత్వ పనులను ప్రారంభిచొద్దన్నారు. ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా నిబంధనలు అందరూ పాటించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణకు సువిధ పోర్టల ద్వారా అనుమతులు పొందాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్, ట్రైనింగ్, ఈవిఎం మేనేజ్‌మెంట్, మ్యాన్ పవర్ తదితర అప్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా అదేశాల మేరకు జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఉమ్మడి మండలంలో 4 కేంద్రాల ఏర్పాటు**
**-మొత్తం 755 మంది పరీక్షలకు హజరుకానున్నారు**
**-ఎంఈఓ పురుమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి**



మోడల్ స్కూల్ ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, మార్చి 16, ప్రభాతవార్త**
ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించడంలో భాగంగా ఉమ్మడి కొండపాక మండలంలోని పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఉమ్మడి కొండపాక మండలం ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం అయన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాగునీరు, పర్నీచర్, ఎలక్ట్రిసిటి మొదలగు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్‌మెంటల్ అఫీసర్, ఇన్వీజిలేటర్లకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఉమ్మడి కొండపాక మండలంలో దుద్దెడ ఉన్నత పాఠశాల, కొండపాక బాలుర, కొండపాక మోడల్ స్కూల్, కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దుద్దెడలో 200 మంది విద్యార్థులు, కొండపాక బాలుర పాఠశాలలో 147 మంది, కొండపాక మోడల్ స్కూల్‌లో 240 మంది, కుకునూరుపల్లిలో 168 మంది, మొత్తం 755 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి పరీక్షలు రాసే విద్యార్థులకు ఒక నోడల్ టీచర్‌ను ఏర్పాటు చేశామని, పరీక్షలు ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5 నిమిషాల అలస్యం నిబంధనను తొలగించిట్లు తెలిపారు ఐనప్పటికిని విద్యార్థులు అరగంట ముందే పరీక్ష పెంటర్‌కు చేరుకొవాలని కోరారు.

# జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



బడంపేట జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్నస్వామి ఆలయంలో కొనసాగుతున్న జాతర మహోత్సవాల్లో శనివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆయల అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకాగా ఆలయంలో వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండల జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, కోహీర్, జహీరాబాద్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, తట్టు నారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశం, నర్సింహాగౌడ్, ఝరాసంగం మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు బొగ్గుల సంగన్న, మాజీ సర్పంచ్‌లు రాజ్‌శేఖర్, జగదీశ్వర్, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి, మ్యాతరి ఆనంద్, ప్రభు పాటిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 51వేల కేసులు పరిష్కారం

**సంగారెడ్డి టౌన్, మార్చి 16, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో (9 బెంచులు) 51వేల 78కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్‌రావు తెలిపారు. సంగారెడ్డి కోర్టు ప్రాంగణంలో 5 బెంచులు, జహీరాబాద్, నారాయనఖేడ్ జోగిపేటలలో 4 బెంచులు ఏర్పాటు చేసి లోక్ అదాలత్ నిర్వహించారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ అథారిటి ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి శ్యామ్ కోషి, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్త కార్యదర్శి జి గోవర్ధన్‌రెడ్డిలు సంగారెడ్డి కోర్టులో జరిఇన లోక్ అదాలత్ బెంచీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ సమయం, డబ్బు ఆదా కోసం రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులు ప్రయోజనం పొందుతారన్నారు. పోతిరెడ్డిపల్లి హౌజింగ్ బోర్డుకు భూసేకరణ నష్టపరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 16206 క్రిమినల్ కాంపౌండ్ కేసులు, 29 మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం కేసులు, 28 సివిల్ తగాదాలు, 85 బ్యాంక్ రికవరీ కేసలు, 34002 ఫ్రీ లిటిగేషన్ కేసులు, 723 ఫ్రీ లిటిగేషన్ ఎపిటిఎస్ కేసులు, 5 భూసేకరణ కేసులు పరిష్కారం అయినట్లు వివరించారు. సంగా రెడ్డి కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు జి సుదర్శన్, డాక్టర్ పి కృష్ణార్జున, శ్రీమతి సునీత రవీంద్రరెడ్డి, శ్రీమతి ఎం లావణ్య, జె హనుమంతరావు, లక్ష్మణ్ చారి, శ్రీమతి తేజశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌పి చెన్నూరి రూపేష్, డిఆర్ఓ, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ధర్నా





ఎమ్మెల్సీ కవిత ఆరెస్టుకు నిరసనగా జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కవితను ఈడి అరెస్టు చేయడం అక్రమమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో బిఆర్ఎస్ నేతలు జాతీయ రహదరిపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసి బస్టాండు వరకు జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, గాలి అనిల్‌కుమార్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్‌లు మాట్లాడుతూ ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పావుగా వాడుకోవడం సరికాదన్నారు. అక్రమ కేసులను ఎత్తివేసేంత వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలో పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

**-ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేతల అరెస్టు...**
ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కమార్, బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండల జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు,శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, మాజీ కౌన్సిలర్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ పట్టణంలో**
**నర్సాపూర్ ,మార్చి 16 .ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి బారి ధర్నా రాస్తారోకో నిర్వహించారు.అంతేగాక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖిరిని ఖండిస్తుఈ ధర్నా కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఐటి,ఈడి,సిబిఐ లాంటివి ప్రతిపక్ష పార్టీలను అణిచివేసేందుకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు.ఇలాంటి అక్రమ కేసులు ఎత్తివేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ప్రజా క్షేత్రంలో పోరాటాలు కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, జిల్లా నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, యువ నాయకులు సంతోష్‌రెడ్డి,జడ్పీటీసిలు బాబ్యనాయక్, మేఘమాల, కవిత అమర్‌సింగ్, ఆంజనేయులు,రమేశ్‌గౌడ్, ఎంపిపిలు రాజునాయక్, మంజుల కాశీనాథ్, కల్లూరి హరికృష్ణ, నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు బోగ శేఖర్,రమణగౌడ్, సారా రామాగౌడ్,శ్రీనివాస రెడ్డి, గోపాల్‌రెడ్డి,నాయకులు పంబళ్ళ బిక్షపతి,సత్యంగౌడ్,నాగేశ్,తొంట వెంకటేశ్,జ్ఞానేశ్వర్‌గుప్త,సూరారం నర్సింలు, షేక్ హుస్సెన్, దావూద్‌ఖాన్, కౌన్సిలర్ రాంచందర్, నాయకులు ఆంజనేయులుగౌడ్, శివశంకర్‌గౌడ్,శివ కుమార్, గుంజరి ప్రవీణ్,జగదీశ్వర్, మాజీ సర్పంచ్ లు సేనాదిపతి,రవి, జితేందర్‌రెడ్డి, సుదీప్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిసూ అంబెద్కర్ చౌరస్తాలో ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

# మద్యం సేవించి కుటుంబీకులను వేదిస్తున్నాడని కన్నతండ్రిని కడతేర్చిన కొడుకు

**పాపన్నపేట, మార్చి 16, ప్రభాతవార్త:** మద్యానికి బానిసైన తండ్రి కుటుంబ సభ్యులను నిత్యం వేదిస్తున్నాడన్న ఆగ్రహంతో కన్న తండ్రికి కొన్న కొడుకు కడతేర్చిన సంఘటన మండలంలోని రాంతీర్థం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రేమనందం (42), సుగుణమ్మ దంపతులకు ముగ్గురు సంతానం కాగా పెద్ద కుమారుడు సందీప్ సిద్దిపేటలో డిగ్రీలో, కుమార్తె సంపూర్ణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి, చిన్న కుమారుడు ప్రవీణ్ సింగూరు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతిలో విద్యను అందుకుంటున్నారు. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ప్రేమనందం మద్యనికి బానికై కుటుంబ సభ్యులను వేదిస్తూ వస్తున్నాడన్నారు. పలు మార్లు గ్రామపెద్దలు సదానందంను నచ్చచెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఎప్పిటిలాగే శుక్రవారం కుటుంబ సభ్యులను మద్యం మత్తులో వేదించినట్లు తెలుసుకున్న పెద్ద కుమారుడు శనివారం గ్రామానికి చేరుకుని తండ్రిని ఇంట్లో దాడి చేసి హతమార్చాదన్నారు. విషయం తెలుసకుని సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి నిందితుడు సందీప్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

# 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**వర్గల్, మార్చి 16 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వేముల ఘాట్ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ఎల్లేడ్ తిరుపతి అనే వ్యక్తి అక్రమంగా 7 క్వింటాళ్ళ ప్రభుత్వ రేషన్ బియ్యంను ఆటోలో తరలిస్తుండగా వర్గల్ మండలం మైలారం గ్రామ శివారులో టాస్క్‌ఫోర్స్, గౌరారం పోలీసులు పట్టుకొని గౌరారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ ఆటోలో అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో వెంటనే రైడ్‌చేసి పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యంతో పాటు ఆటోను సీజ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెం.8712667100, టాస్క్‌ఫోర్స్ అధికారుల నెం. 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపి సంజయ్

**బెజ్జంకి, మార్చి 16, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని లక్ష్మీపూర్, బేగంపేట, దాచారం, గుండారం, బెజ్జంకి గ్రామాల్లో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేగంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాచారంలో రూ. 4లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణం, గుండారంలో రూ. 3 లక్షలతో యాదవ సంఘం భవన ప్రహారీ గోడ నిర్మాణం, బేగంపేట గ్రామంలో రూ. 3 లక్షలతో అనందయ్య మటం గుడి ప్రహారీ గోడ, లక్ష్మీపూర్‌లో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రహారీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి కనగండ్ల కవిత, పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు, నాయకులు కరివేద మహిపాల్‌రెడ్డి, చడా వెంకటరెడ్డి, బోయినిపల్లి అనిల్‌రావు, రాజు, సంగా రవి, మల్లేశం పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి బండి సంజయ్

# రాజీ మార్గమే రాజా మార్గం





మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**హుస్నాబాద్, మార్చి 16, ప్రభాతవార్త**
రాజీ మార్గమే రాజా మార్గం అని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు. శనివారం లోక్ అదాలత్ సందర్భంగా కోర్టులో కక్షిదారులతో జడ్జి మాట్లాడారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృదా చేసుకోవద్దని పరిష్కరించుకోదగ్గ కేసులను లోక్ అదాలత్ ద్వార పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న విషయాలకే పట్టింపులకు పోయి కేసులు, కోర్టుల చుట్టూ తిరుగుతే కాలం, ధనం వృదా అవుతుందన్నారు. కేసుల్లో ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరుగుతే కక్షిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ లోక్ అధాలత్‌ను ఉపయోగించుకుని సివిల్ కేసులతో పాటు పరిష్కరించుకోదగ్గ కేసులు పెద్ద మనుషుల మద్యలో రాజీ కుదుర్చుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ అధ్యక్షులు చిత్తారి రవిందర్, ఎపిపి రవికిరణ్, ఎజిపి రామకృష్ణతో పాటు జూనియర్ న్యాయవాది దీకొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కారం**
**జహీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 273 కేసులను పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో 51 బ్యాంక్ పిఎల్సీ కేసులు పరిష్కారం కాగా బ్యాంకు పిఎల్సీల నుంచి 63లక్షల 24వేల 319 రూపాయలు వసూలు అయినట్లు పేర్కొన్నారు. జూనియర్ కోర్టు విభాగంలో 6 సివిల్ కేసులు, 45 క్రిమినల్ కంప్రమైస్ కేసులు, 12 సెకండ్ క్లాస్ కేసులు, 138 అడ్మిషన్ కేసులు, 21 ఎక్సయిజ్ కేసులు పరిష్కారం అయ్యాయని, 1 లక్ష 1వేయి 260 రూపాయలు వసూలు అయినట్లు వివరించారు.





లోక్ అదాలత్ సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి



.సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి

**హుస్నాబాద్,మార్చి16,ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలో శనివారం రోజున ఎన్ఆర్ఈజిఎస్ ద్వార మంజూరైన రూ 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్డు పనులకు ఎంపిపి లకావత్ మానససుభాష్ భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లావుడ్య స్వరూపలింగానాయక్, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,సీనియర్ నాయకులు వెన్న రాజు,రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**నిజాంపేట, మార్చి 16, ప్రభాతవార్త ః**

ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ నిజాంపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి శనివారం నాడు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 100 రోజుల పాలనలో ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. గత పాలకులు ఆర్యవైశ్యులకు చేసిందేమి లేదని, కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులను గుర్తించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు, జిల్లా అధ్యక్షులు మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా గౌరవాధ్యక్షులు సుదాం మల్లేశం, మండల అధ్యక్షులు చెర్విరాల ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు చీకోటి వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పందిరి భూమయ్య, ప్రకాశం, గంగాధర్, గందె రాములు, లింగమూర్తి, కృష్ణమూర్తి, అతీష్, వీలమల్లు బాలయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-ఎర్రవల్లిలో పిండి గిర్నిలను ప్రారంభించిన ఎంపిడిఓ అబ్జలొద్దీన్**



ఎర్రవల్లిలో పిండి గిర్నిని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ అబ్జలొద్దీన్

**మర్కుక్, మార్చి 16 (ప్రభాతవార్త):**

మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిడిఓ అబ్జలొద్దీన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లిలో జై దుర్గామాత స్వయం సహాయక సంఘానికి చెందిన ముచ్చు నవనీతకు డిఆర్‌డిఓ సెర్ప్ ఆధ్వర్యంలో పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా పిండి గిర్ని, కారం, అల్లం వెల్లుల్లి, పసుపు గిర్నిలు మంజూరు కాగా శనివారం ఎంపిడిఓ అబ్జలొద్దీన్, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, గ్రామ ప్రత్యేకాధికారి ఏట నాగేందర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 శాతం సబ్సిడీతో సుమారు రూ.2.45 లక్షల ఖర్చుతో పిండి గిర్నిలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి, కార్యదర్శి వికాస్, ఏపిఎం కిరణ్‌కుమార్, సిసి కవిత, వివోఏ బాలమణి, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే భవిష్యత్తు అభివృద్ధి

**-ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం**



విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**మర్కుక్, మార్చి 16 (ప్రభాతవార్త):**

విద్యార్థి దశ నుండే కష్టపడి చదివితే భవిష్యత్తులో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశం అన్నారు. శనివారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, పాఠశాల స్ఫూర్తి ప్రధాత లయన్ జిఆర్.సూర్యరాజుతో కలిసి విద్యార్థులకు పదవ తరగతి హాల్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నికల్ విద్య, పాలిటెక్నిక్, ఐటిఐ లాంటి కోర్సులు చేసి త్వరగా ఉద్యోగం సంపాదించాలని, అలాగే వ్యాపారం, గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలను పొంది తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. 10వ తరగతిలో మంచి జిపిఏ సాధించి పాఠశాలకు పేరు తెచ్చేలా కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా లయన్ సూర్యరాజు పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటపాత్రల కొరకు రూ.20 వేల విరాళంతో పాటు పాఠశాల స్కావెంజర్ లక్ష్మికి నెల వేతనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రమణా రావు, ఆర్.శ్రీనివాసరావు, నరహరిప్రసాద్, భూజాత, పద్మారెడ్డి, విద్యాధర్‌రెడ్డి, రమేష్, సంతోష, రజినీ, సిద్దయ్య, కృష్ణ, భ్రమరాంబ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రఘునందన్‌రావును కలిసిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్



దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసి శాలువాతో సన్మానిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 16.ప్రభాతవార్త:**

దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ను బిజెపి రాష్ట్ర నాయకులువాల్దాస్ మల్లేష్‌గౌడ్,బిజెవైఎం నాయకులు అరవింద్ గౌడ్‌లు శనివారం హైద్రాబాద్‌లోని తన నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి శాలూవాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపి స్థానాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రేమ్ కుమార్ యాదవ్, ఉదయ్‌గౌడ్, శ్రీకాంత్,మల్లేష్,నరేష్,రాజు,పవన్,నాగరాజు, నర్సింలు ఉన్నారు.

# సిద్దార్థ్ మృతికి కారణమైన ఎస్ఎఫ్ఐ గుండాలను కఠినంగా శిక్షించాలి



ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 16, ప్రభాతవార్త ః**

కేరళ రాష్ట్రంలోని యూనివర్సిటీలో చదువుతున్న జేఎస్ సిద్ధార్థ్ దారుణ హత్యకు కారణమైన ఎస్ఎఫ్ఐ గుండాలను కఠినంగా శిక్షించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం నాడు రామాయంపేటలో విద్యార్థి సిద్ధార్థ్ మృతికి కారణమైన ఎస్ఎఫ్ఐ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలేజీలో ఉరి వేసుకున్న కేరళ విద్యార్థిని ప్రేమికుల రోజైన ఫిబ్రవరి 14న సీనియర్లతో కలిసి డ్యాన్స్ చేసినందుకు చిత్రహింసలు పెట్టారని అన్నారు. అలాగే మూడు రోజుల పాటు మూకుమ్మడి విచారణ, క్రూరమైన దాడి, తీవ్రమైన మానసిక హింసల తర్వాత అతను కళాశాల హాస్టల్ టాయిలెట్లో ఉరివేసుకుని శవమై కనిపించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ప్రధాన నిందితులు కేరళ అధికార పార్టీ అయిన సీపీఐ(ఎం) విద్యార్థి సంస్థ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆఫీస్ బేరర్లు అని అన్నారు. దీని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం నిందితులపట్ల మెతక వైఖరి అనుసరిస్తోందని మండిపడ్డారు. 18 మంది విద్యార్థులను అరెస్టు చేసినప్పటికీ, హత్యాయత్నానికి సంబంధించిన అభియోగాలను చేర్చడానికి పోలీసులు సిద్ధంగా లేదని, నిందితులపై భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 341 (తప్పు సంయమనం), 323 (స్వచ్ఛందంగా గాయపరచడం), 324 (స్వచ్ఛందంగా ప్రమాదకరమైన ఆయుధాలతో గాయపరచడం), 306 (ఆత్మహత్యకు ప్రేరిపించడం), మరియు కేరళ ర్యాగింగ్ నిషేదానికి సంబంధించిన సంబంధిత సెక్షన్ల కింద అభియోగాలు మోపారన్నారు. ఫిబ్రవరి 14 మరియు ఫిబ్రవరి 18 మధ్య సిద్దార్థ్ కనికరంలేని హింసకు గురయ్యాడని అన్నారు. అతను దాదాపు 130 మంది హాస్టల్ విద్యారుథల ముందు బలవంతంగా నగ్నంగా ఊరేగించబడ్డాడని, భౌతిక దాడికి గురయ్యాడని పేర్కొన్నారు. అతనిపై దాడి చేయడానికి మొదట బెల్టులు, ఇనుప రాడ్లు, వైర్లను నిందితులు ఉపయోగించారని ఆరోపించారు. ఈ సంఘటనలో కాలేజ్ డీన్ కమ్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ ఎమ్.కె. నారాయణన్ వల్ల ఈ పెద్ద లోపం జరిగిందని, దీనిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. నిందితులపైనా, బాధ్యులైన ప్రతి ఒక్కరిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, వారికి శిక్ష పడేవిధంగా చర్యలు చేపట్టాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రోహిత్, బన్నీ, సాయిచరణ్, ప్రవీణ్, రవితేజ, రాకేష్, భరత్, పూజిత, సుచిత్ర, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల సమస్యలు పరిష్కరించే పార్టీలకే మద్దతునిస్తాం

**-రైతు రక్షణ సమితీ రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు**



పెద్దచింతకుంట జలహనుమాన్ ఆలయంలో వద్ద రైతన్నా ఇంకా ఎన్నాళ్ళు ఈ అప్పుల బతుకులు అనే వాల్ పోస్టర్ ను విడుదల చేస్తున్న రైతు రక్షణ సమితీ నాయకులు తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 16.ప్రభాతవార్త:**

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు హామీలు ఇచ్చే పార్టీలకే పార్లమెంట్ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని రైతురక్షణ సమితీ రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు పేర్కోన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో వద్ద రైతన్నా ఇంకా ఎన్నాళ్ళు ఈ అప్పుల బతుకులు అనే వాల్ పోస్టర్ ను విడుదల చేసె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రైతులకు మద్దతు ఇచ్చె పార్టీలకే తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు.ఇటీవల ఎండి పోయిన పంటలకు నష్ట పరిహారం వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటలకు కనీసం మూడు రెట్లు మద్దతు ధర 4200 ప్రకటించాలన్నారు. ప్రభుత్వాలు రైతు పంటల రుణం కింద 5 లక్షల రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేగాక ఎలాంటి షరుతులు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు.వ్యవసాయానికి ఉపాధీ హామీ పథకం ను అనుసందానం చేయాలన్నారు.రైతులను పట్టించుకోని ప్రభుత్వాలకు పుట్టగతులుండవని అధ:పాతాళానికి తొక్కి పారేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో రైతు రక్షణ సమితీ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్యయాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు మాచునూరి శ్రీశైలం యాదవ్,కార్యదర్శులు నర్సా రెడ్డి, పత్రాల ప్రభుగౌడ్ వివిద మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు



బహుమతులను అందుకుంటున్న మహిళల జట్టు

**పటాన్‌చెరు,మార్చి 16,ప్రభాతవార్త:**

గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరబాద్లఓ గస్టో-2024 పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసినట్లు వివరించారు. విజేతలకు ప్రొఫెసర స.శ్రీనాథరావు, ప్రొఫెసర్ ఎం,అక్కలక్ష్మీ, డాక్టర్ వి.ఫణీకుమారి, డాక్టర్ ఉమా సుస్మితపెరెపా, డాక్టర్ ఎం నారాయణ రావు చౌదరి తదితరులు బంగారు పథకాలు,ట్రోఫిలను ఇచ్చి సత్కరించారు. వివిధ క్రీడల్లో పాల్గోనడం ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని వారు ఉద్ఘాటించారు. ముఖ్యమైన జీవిత పాఠమైన గెలుపు-ఓటమి రెండింటిని సునాయసంగా అంగీకరించడం నేర్చుకుంటారన్నారు. వివిధ క్రీడా పోటీల విజేతలు ద్వితీ విజేతల వివరాలు.... బ్యాడ్మింటన్ విజేత భవన్స్, రన్నరప్ మహింద్రా విశ్వవిద్యాలయం, బాస్కెట్‌బాల్ విజేత సీఎస్ఆర్ నీజేఐఈటీ, రన్నరప్ గీతం, బాస్కెట్ బాల్ విజేత విల్లా మేరి, రన్నరప్ మహింద్రా విశ్వ విద్యాలయం, క్రికెట్ విజేత ఎంవీఎస్ఆర్, రన్నరప్ గురునానక్ ఇన్సిస్ట్యూట్, ఫుట్‌బాల్ విజేత మహేంద్ర విశ్వవిద్యాలయం, రన్నరప్ గీతం, ఫుట్‌బాల్ విజేత మహింద్రా విశ్వవిద్యాలయం, కబడ్డీ విజేత గీతం రన్నరప్ ఎఎస్ఆర్ ఏజేఐఈటి, టెబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ విజేత మేథడిస్ట్ కళాశాల విద్యార్థి త్రిశూల్, రన్నరప్ గీతం విద్యార్థి ప్రణీత్, టేబుల్ టెన్నిస్ (పురుషుల డబుల్స్)విజేతలు విట్-ఏపికి చెందిన సందిప్,అభిషేక్‌లు, రన్నరప్ మహింద్రా విశ్వవిద్యాలయానికి చెందిన నీవర్ రోహిత్, టేబుల్ టెన్నిస్ విజేత కేఎస్ ఆర్యాహెచ్ఎస్‌కు చెందిన ఇక్షిత, రన్నరప్ మహింద్రా విశ్వవిద్యాలయానికి చెందిన ఆయూషి, త్రోభాల్ విజేత ఏఎస్ఆర్ వీజేఐఈటీ రన్నరప్ మహింద్రా విశ్వవిద్యాలయం, వాలీబాల్ విజేత నిజాం కళాశాల, రన్నరప్ నిట్-ఏపీ, తొలుత న్యూఢీల్లిలో జనవరి 26న నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ పెరడ్లో ఎన్సీసీ తరుపున సాంస్కృతిక ప్రదర్శన చేసిన బీసీ విద్యార్థిని భావరాజు, నందినిని అతిధులు సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ మేనేజర్ తపస్వీ సమన్వయం చేయగా, క్రికెట్ టిమ్ కెప్టెన్ యశ్వంత్ రెడ్డి వందన సమర్పణతో ముగిసింది.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం



కూల్చివేసిన దుకాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు,మార్చి 16,ప్రభాతవార్త:**

జిన్నారం మండలం మాదారం గ్రామంలో ఇటీవలే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల భవనాలను అక్రమంగా కూల్చివేశారని, శనివారం మధ్యాహ్నం గూడెం మహిపాల్‌రెడ్డి గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేస్తానని అన్నారు. తాత,ముత్తాతల నుండి వస్తున్న సోంత స్థలాల్లో జీవనాధారం కోసం దుకాణాలను సముదాయాలను నిర్మించుకుంటే కక్షపూరితంగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదులు చేసి అక్రమంగా కూల్చి వేయించడం సరికాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం అత్యంత సాధారణం అని, అధికారులు ఒత్తిళ్లకు తలోగ్గకుండా నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచి సురేందర్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేష్, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## అయోధ్య కరసేవకులకు ఘనంగా సన్మానం



నర్సాపూర్‌లో అయోధ్య కరసేవకులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సంగ్రామ్ మహారాజ్ తదితర బిజెపి నాయకులు

**నర్సాపూర్ ,మార్చి 16.ప్రభాతవార్త:**

అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి ప్రాణత్యాగాలు చేసిన కర సేవకులకు శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, గురువారెడ్డిల అధ్వర్యంలో అయోధ్య కర సేవకులకు సన్మాన కార్యక్రమం మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ సమీపంలో గల ఓ కల్యాణ మండపంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి శక్తి ఫీఠం సంగ్రామ్ మహారాజ్,మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు,విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు పబ్బ పత్యనారాయణ,బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కర సేవకులు బిక్షపతి, బడంపేట రామస్వామి, గిరీవ్‌రెడ్డి, సంఘ సేవకుల మల్లేషంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర సేవకులు సుమారు 60 మందికి నిర్వాహకుల రఘువీరారెడ్డి, గిరీష్‌రెడ్డి, గురువారెడ్డి తదితరులు శాలూవాలతో, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కర సేవకులు అయోధ్య రామ మందిరానికి వెళ్లిన సందర్భంగా వారికి కలిగిన అనుభవాలను అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, ఆకుల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజెందర్,నాయకులు సంగసాని సురేశ్, బాల్‌రాజ్,ఎల్లం, బాల్‌రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్, వెల్మెకన్నెమాజీ సర్పంచ్ రాజెందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర అవసరాలను పరిష్కరించడమే లక్ష్యం

శామిర్ పేట మార్చి16,ప్రభాతవార్త : సమగ్ర కుటుంబ ప్రతిపాదన కోసం వినియోగదారుని అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని,ఎడెల్‌విస్ టోకియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లెగసి ప్లన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇది ఒకే ఉత్పత్తి ద్వారా ఇద్దరికి లైఫ్ కవర్,2తరాల ఆదాయాన్ని అందించే వినూత్నమైన ప్రొడక్ట్ చైల్డ్ ఫైనాన్షియల్ ప్లానింగ్, లెగసీ ప్లానింగ్ అది కొనసాగే వ్యవధిలో ఏవైనా అత్యవసర అవసరాలతో సహా,వినియోగదారుని వివిధ అవసరాల కోసం పరిష్కారాలను అందిస్తున్నట్లు వెల్లడించింది.

## ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

**పటాన్‌చెరు,మార్చి 16,ప్రభాతవార్త:**

పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ గణేష్ దేవస్థానంకు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు కానుందని ఆలయ ఈవో పి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు నోటిఫికేష్ జారీ చేసినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహయ కమీష నర్ కార్యాలయంలో 20 రోజులలో దరఖాస్తు చేసుకోవాలని ఈవో కోరారు.

## మహిళలకు సన్మానం



మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**నర్సాపూర్ రూరల్,మార్చి 16,ప్రభాతవార్త:**

నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అమ్మగా, భార్యగా, సోదరిగా, అమ్మమ్మగా ఇంకా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచుతుందని, అందుకే మహిళలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపురం మండల అధ్యక్షులు మల్లేష్, వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్ కుమార్, ఓబిసి సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మోహన్ దాస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సునిల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు పరిశోధనల పై దృష్టి పెట్టాలి

**-ఐఐసిటి శాస్త్రవేత్త డాక్టర్ డి.శైలజ**

**నర్సాపూర్ ,మార్చి 16.ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రదర్శన 2 వ ఎడిసన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐఐసిటి శాస్త్రవేత్త డాక్టర్ డి.శైలజ హాజరయ్యారు. ఈసందర్బంగా విద్యార్థుల నుద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యా సంస్థల్లో అనువాదం, పరిశోదన ప్రాముఖ్యతను తెలియ జేశారు. విద్యార్థులు ఇతర బ్రాంచి విద్యార్థులతో కలిసి పోవాలని ఆమె సూచించారు.ప్రాజెక్టలల్లో అత్యాధునిక , ఆధారిత పరిశోదనలు ప్రారంబించాలని స్థిరమైన అభివృద్ది లక్ష్యాల పై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. అనంతరం బివిఆర్‌ఐటి కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ పరిశోదన, పర్యావరణ వ్యవస్థఅధ్యాపకులు విద్యార్థుల పరిశోదన విజయాలను హైలెట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, కళాశాల హెచ్‌వోడిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

**నాగల్‌గిద్ద, మార్చి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి, షాపూర్, గొందిగామ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నరు. పార్టీలో చేరిన నందు పాటిల్, రవీందర్‌లను ఎంపి బిబి పాటిల్ పార్టీ ఖండువా కప్పిపార్టీలోకి స్వాగం పలికారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, నాయకులు మారుతి రెడ్డి, రామకృష్ణ, రాజశేఖర్ పాటిల్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## రమేశ్‌గౌడ్ ను సన్మానించిన రఘునందన్‌రావు

**నర్సాపూర్ ,మార్చి 16.ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణ శివారులో జరిగిన అయోధ్య కర సేవకుల సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు వచ్చిన సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ నివాసానికి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ పరిస్థితులపై వారిద్దరు చర్చించుకున్నారు. అనంతరం బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమితులైన పాపగారి రమేశ్‌గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు శాలూవాతో రమేశ్‌గౌడ్ ను సన్మానించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైన ఉమ్మడి మెదక్ జిల్లాలో బిజెపి పార్టీ అన్ని స్తానాల్లో విజయం సాధించి కాషాయం జెండాను ఎగురవేయాలన్నా ధీమాను వారు వ్యక్తం చేశారు.

## చందంపేట పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నిక

**చిన్నశంకరంపేట,మార్చి 16,ప్రభాతవార్త:**

మండల పరిధి చందంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా దుర్గం లలితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపధ్యాయుడు శ్రీనివాస్ శనివారం నాడు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని దుర్గం లలిత తెలిపారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి

**చిన్నశంకరంపేట,మార్చి 16,ప్రభాతవార్త:**


గర్బిణీలు పౌష్టికాహారం తప్పకుండా తినాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి తెలిపారు. శనివారం నాడు మండల పరిధి భాగీర్తిపల్లిలోని గర్బిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తిసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గుడ్డ,పప్పుదినుసులు, ఆకుకూరలు ఎక్కువగా తినాలని, మోతాదులో తినాలని అన్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బాల నర్సమ్మ, అంగన్‌వాడీ టిచర్ వరలక్ష్మిలు పాల్గోన్నారు.

## ప్రజ్ఞాపూర్ హిందూ యువత సేవలు అమోఘం

**గజ్వేల్ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):**

ప్రజ్ఞాపూర్‌లోని హిందూ యువత ఆధ్వర్యంలో గత రెండు నెలల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన మున్సిపల్ సఫాయి కార్మికుడు సల్ల స్వామి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని అతని ఇంటికి వెళ్ళి రూ.12వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ హిందూ యువత ఆధ్వర్యంలో సుమారు 355 మంది సభ్యులు ఉన్నామని, తమ గ్రామంలో ఎవరికైనా సమస్య వచ్చినా,ఆపదవచ్చినా మావంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రజ్ఞాపూర్ హిందూ యువతను స్థాపించినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గణేష్ గడ్డ శ్రీ సిద్ది గణపతి హుండి లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న అధికారులు

**పటాన్‌చెరు,మార్చి 16,ప్రభాతవార్త:**

పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభూగా వెలిసిన శ్రీ సిద్ది గణపతి ఆలయంలో శనివారం హుండి లెక్కింపును నిర్వహించారు. శ్రీ సిద్ది గణపతి ఆలయానికి సబంధించిన 68 రోజుల హుండి ఆదాయం రూ.15,41,514 అలాగే, అన్నధానం హుండీ ఆదాయం రూ.80,814 వచ్చిందని ఆలయ ఈవో పి.మోహన్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ వి శివరాజ్ సమక్షంలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లిఖార్జున్‌రెడ్డి, ఈశ్వర్,అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, జగదీష్ స్వామి, గ్రామ పెద్దలు, పాల్గోన్నారు.

## పండగాలను ఆనందకరంగా జరుపుకోవాలి

మేడ్చల్ మార్చి16,ప్రభాతవార్త : ఆనందకరంగా ఉల్లాసంగా కస్టమర్స్ యొక్క మనుస్సుకు జోడింపుగా అమెజాన్ హోలీ షాపింగ్ స్టోర్ విడులను ప్రకటించింది.హోలీ అవసరాలు అన్నింటికి సులభమైన మరియు వన్ స్టాప్ గైడ్ 25 వరకు అమెజాన్‌పై లైవ్‌లో ఉంటుంది.ఈ హోలీకి నీరు ఆదా చేయండి మీ కార్ట్‌కు అన్ని పండగా అవసరాలను చేర్చి ఇబ్బంది రహితమైన వినోదంతో నిండిన హోలీని ఆనందించండని వెల్లడించింది.

## తాళ్లపల్లిలో మినరల్ వాటర్ ప్రాంట్లు ప్రారంభం

**సంగారెడ్డి టౌన్, మార్చి 16, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తాళ్లపల్లిలో గ్రామ మాజీ సర్పంచ్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల తో పోచమ్మ ఆలయం కమ్యూనిటీ హాల్, ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్, గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌ల నిర్మాణానికి మాజీ సర్పంచ్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.

## జగదేవ్‌పూర్ ఎంపిడిఓగా యాదగిరి


జగదేవ్‌పూర్ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న యాదగిరి

**జగదేవ్‌పూర్, మార్చి 16 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల ఎంపిడిఓగా విధులు నిర్వహించిన ఎన్.పట్టాభిరామారావు ఇటీవల బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్ళడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల ఎంపిడిఓగా విధులు నిర్వహించిన డి.యాదగిరి జగదేవ్‌పూర్ ఎంపిడిఓగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత


వధువు తల్లిదండ్రులకు పుస్తెమట్టెలు అందజేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, మార్చి 16 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన పొన్న నీలమ్మ, ఐలయ్యల కూతురు కావ్య వివాహం శనివారం జరుగగా విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ తన స్వంత డబ్బులతో పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే తమ లక్ష్యమంటూ తాను సంపాదించిన దానిలో కొంత ప్రజా సేవకు ఉపయోగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోగర్ల ఐలయ్య, కొండయ్య, సాయిలు, మల్లేశం, కనకయ్య, కొండయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, ఎల్లయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

## రేపు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి రాక


శ్రీ కృష్ణానంద సరస్వతి స్వామి వారి ఆశ్రమం

**కొల్చారం, మార్చి16 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని శివాలయంలో గల శ్రీ కృష్ణానంద సరస్వతి స్వామి వారి ఆశ్రమానికి సోమవారం పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేస్తున్నారని ఆరుగొండ శివలీల, అశోక్ కుమార్ దంపతులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారికి ఆరుగొండ శివలీల, అశోక్ కుమార్ దంపతులు పాదపూజ చేయనున్నారని, కావున ధార్మిక భక్తులు కుటుంబ సభ్యులతో, స్వామి శిష్య బృందం వచ్చి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు.

## యాదవుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన రాములు యాదవ్

**-సంగారెడ్డి జిల్లా యాదవుల పోరాట సమితి అధ్యక్షులు నారాయణ యాదవ్**


రాములు యాదవ్‌ను సన్మానిస్తున్న నారాయణ యాదవ్

**గుమ్మడిదల, మార్చి16 ప్రభాతవార్త:**
యాదవుల హక్కుల కోసం మేకల రాములు యాదవ్ నిరంతరం పోరాడారని సంగారెడ్డి జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు దాసరి నారాయణ యాదవ్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన సంగారెడ్డి జిల్లా యాదవుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు దాసరి నారాయణ యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా యాదవుల హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తి రాములు యాదవ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాదవుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వంశీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్‌గౌడ్


కల్లుగీత వృతిదారుల సంఘం జిల్లా కార్యదర్శిగా పెద్దంకుల శ్రీకాంత్‌గౌడ్

**కొండపాక, మార్చి 16, ప్రభాతవార్త**
కెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం జికెవిఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా దుద్దెడ గ్రామానికి చెందిన పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్‌ను నియమించారు. శనివారం అ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్ నియమక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాల్ చందర్ దన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో బబ్బురు భాస్కర్ గౌడ్, పాశం శివ తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేట పాత బస్టాండు వద్ద రాస్తారోకో చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు


దుబ్బాకలో ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి


అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు


ధర్నా చేస్తున్న ప్రతాప్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసనలు

**సిద్దిపేట జిల్లాలో..**
సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం జిల్లాలో అ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. నియోజకవర్గా కేంద్రాలతో పాటు మండల కేంద్రాలలో కవిత అరెస్టును నిరసిస్తూ అందోళనలు చేపట్టారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపికి, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. అందోళనలకు దిగిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను, నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్వంత పూచికత్తుపై విడుదల చేశారు.

**సిద్దిపేటలో. :** కవిత అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమం, అక్రమ అరెస్టు అని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నాగారెడ్డి, గుండు భూపేష్, ఎంపిపి, జడ్పీటిసిలు మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ఒక్కటై బిఆర్ఎస్‌పై కెసిఆర్‌పై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందోళన కారులను పోలీసులు అరెస్టు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను స్వార్థానికి వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ పార్టీ పిలుపులో భాగంగా తొగుట బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నల్ల జెండాలతో రాస్తారోకో నిర్వహించారు. కవితకు బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీధర్, శ్రీనివాస్, భాస్కర్‌గౌడ్, యాదగిరి, స్వామిగౌడ్, వెంకటయ్య, లక్ష్మారెడ్డి, అనిల్,రాఘవులు, సుభాష్‌గౌడ్, కనకయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దుబ్బాకలో :** అక్రమంగా కేసులు బనాయించి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్బర్‌పేట-భూంపల్లి మండల చౌరస్తాలో, దుబ్బాక పట్టణంలోని బస్టాండు వద్ద ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కవితను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో అందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. బిజెపికి, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సోలిపేట సతీష్ రెడ్డి,గుండెలు ఎల్లారెడ్డి, జీడిపల్లి రవి, బాణాల శ్రీనివాస్, గన్నె వనితభూంరెడ్డి, షేర్ల కైలాసం, పోతనక రాజయ్య, శ్రీనివాస్, దివిటి కనకయ్య, అసా స్వామి పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో :** ఎమ్మెల్సీ, జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గీస బిక్షపతి అధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. మహిళా అని చూడకుండా ఒక ప్లాన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం కవితను అరెస్టు చేయించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఈడీ, సీబీఐని అడ్డుపెట్టుకొని అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదన్నారు.అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ శ్రేణులు భయపడరని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసిన కవితను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సిద్దప్ప, కైత రాజేందర్‌రెడ్డి, గొల్లపల్లి కిష్టయ్య, సార్ల లతాకిష్టయ్య, తలారి కిషన్, నాగమల్ల సత్యం, ముత్యం నర్సింలు, శ్రీకాంత్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు,.

**హుస్నాబాద్ పట్టణంలో..**
**హుస్నాబాద్,మార్చి16,ప్రభాతవార్త :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు ప్రధాని మోడీ ఇతర రాజకీయ పార్టీలను అణచివేసే ధోరణి మానుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ హితవు పలికారు.శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కవిత అరెస్టును నిరసిస్తూ పార్టీ శ్రేణులతో కలసి రాస్తారోఖో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు తదుపరి తీర్పు వచ్చే వరకు బిఆర్ఎస్ ఎమ్ఎల్‌సి కవితపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని చెప్పిన ఈడి రాత్రికి రాత్రే అరెస్టు చేయడం దారుణం అన్నారు. కవితకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తునన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,ఎంపిపి లకావత్ మానససుభాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో కేంద్ర ప్రభుత్వ దిస్టిబొమ్మ దగ్ధం...**
ఎమ్మెల్సి కవిత అరెస్టును నిరసిస్తూ అక్కన్నపేట మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిస్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు.సుప్రింకోర్టు తీర్పు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోమని చెప్పిన ఈడి తీర్పు రాకుండానే ఎలా అరెస్టు చేశారో సమాదానం చెప్పాలన్నారు.వెంటనే కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు,మాజీ జడ్పిటిసి భీల్‌నాయక్,రాంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్‌లు గద్దల రమేష్,అన్నాడి దినేష్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో**
**గజ్వేల్, మార్చి 16 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో గూండాల పరిపాలన నడుస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు విమర్శించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీగా వస్తూ మోడీ, రేవంత్‌రెడ్డిలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నా కూడా ఈడి అధికారులు రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంఘించి కవితను అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి, సిఐ సైదా, క్రైమ్ సిఐలు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, మద్ది రాజిరెడ్డి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి**

**తొగుట/దుబ్బాక, మార్చి 16, ప్రభాతవార్త :**
గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం మూలంగా దుబ్బాక అభివృద్ధికి నోచుకోలేదని సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో దుబ్బాక నియోజకవర్గాన్ని మళ్లీ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తొగుటలో మండలంలో పలు అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించి అనంతరం మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ స్పందించి తొగుట మండలానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.75 లక్షలు, కస్తూర్బాగాంధీ విద్యాలయ ప్రహరి గోడ నిర్మాణానికి రూ.27 లక్షలు, తుక్కాపూర్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.14 లక్షల 70 వేలు మంజూరు చేయడంతో ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు స్వామి, విజయ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, తిరుపతి, భూపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, లింగల కృష్ణ, స్వామి, గోపాల్, ఉప్పలయ్య, నర్సింలు, బాలరాజు, భరత్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దుబ్బాకలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**దుబ్బాకలో..**
దుబ్బాక పట్టణంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రహరి గోడ, టాయిలెట్స్ నిర్మాణాలకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. అలాగే దుబ్బాక మండల పరిధిలోని బల్వంపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరి గోడ, వంటశాల గది నిర్మాణ పనులకు భూమి చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ. 2 వేల పెన్షన్ ఇవ్వాలి

**-సపాయి కార్మికులను క్రమబద్దీకరణ చేయాలి**

**మిరుదొడ్డి, మార్చి 16, ప్రభాతవార్త :**
ప్రభుత్వం అమలు చేసే అరుగ్యారెంటీలను అర్హులైన మాదిగలకు అందించాలని టి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుర్రాల శ్రీనివాస్ అన్నారు. మాదిగ దండోరా మండల కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశం శనివారం మిరుదొడ్డి మండల టి.ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గ సమావేశం అరుంధతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని నిర్ణయించినందులకు సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ. 2 వేల పెన్షన్ ఇవ్వాలని సపాయి కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు. వచ్చే నెలలో భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్, మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. టి.ఎమ్మార్పీఎస్ మేడి పాపన్న నాయకత్వంలో త్వరలో ఛలో హైదారాబాద్‌కు సిద్ధం కావాలన్నారు. కారక్రమంలో టి.ఎమ్మార్పీఎస్ నాయకులు ముత్యాల భూపాల్, నరసింహులు, సాయిలు,మహేష్, ప్రశాంత్,రమేష్,రాజు,మల్లయ్య, కనకరాజు, భూమరాజయ్య, చిన్న ఎల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## కురుమ కులాన్ని ప్రభుత్వం కనుమరుగు చేయవద్దు

**-కెఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి**

**గజ్వేల్, మార్చి 16 (ప్రభాతవార్త):**
తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కులాల కార్పోరేషన్ ఏర్పాటు నిర్ణయం మంచిదేనని కెఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి కురుమ పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవ సంఘం, కురుమ సంఘాలు మొదటి నుంచి వేర్వేరుగా ఉన్నాయని, కురుమ, యాదవ కార్పోరేషన్ ఒక్కటిగా పెట్టడంతో అధికంగా ఉన్న కురుమ కుల జనాభా నష్టపోవస్తుందన్నారు. బిసి-బిలో 11 కురుమలు ఉంటే బిసి-డిలో 33లో ఉన్నారని, సాంప్రదాయపరంగా రెండు వేర్వేరు కులాలు అన్నారు. కురుమలు విద్య, రాజకీయ, ఆర్థికంగా అనేక రంగాలలో అట్టడుగులో ఉన్నారని, కులం అభివృద్ధి కోసం కురుమ రిజర్వేషన్ పోరాట సమితి, కురుమ కార్పోరేషన్ గతంలో ఎస్ఎన్‌టిగా అర్థ సంచార జాతిలో ఉన్న కురుమలను ఎస్టీ రిజర్వేషన్‌లో చేర్చి న్యాయం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కురుమ, యాదవ కార్పోరేషన్ ఇస్తే భారీగా నష్టపోయేది కురుమలు మాత్రమే అని, దానిని దృష్టిలో ఉంచుకొని కురుమలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

## సాదాసీదాగా ముగిసిన మండల సభ


మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

**న్యాల్‌కల్, మార్చి 16, ప్రభాతవార్త:** ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో సాదీ సాదాగా ముగిసింది. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబధించిన నివేదికలను సభలో చదవి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, ఇంచార్జి ఎంపిడిఓ సురేష్, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి


శాలిపేటలో పాటల రూపంలో అవగాహన కల్పిస్తున్న కళాకారుల బృందం

**చిన్నశంకరంపేట,మార్చి 16,ప్రభాతవార్త:**
గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనం, ఎయిడ్స్,మలేరియా,డెంగ్యూ, ప్రభుత్వ పథకాలు (6 గ్యారంటీలు), ప్లాస్టిక్ నిషేదం వంటి అంశాలపై మండల పరిధి శాలిపేటలో శనివారం నాడు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధర్యంలో కళాకారుల బృందం పాటల రూపంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు సిద్దులు,రామారావు,నర్సయ్య, ఎల్లయ్య, దేవదాసు, శేఖర్, క్రిష్ణ, మాదవి, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బీరువా అందజేత

**చేర్యాల,మార్చి 16, ప్రభాతవార్త**
చేర్యాల మండలం కడవేర్గు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గంధమల్ల మల్లవ్వ-వెంటేశ్ కూతురు వివాహానికి గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ఆర్థిక చేయూత టీమ్ వారు శనివారం బీరువాను అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ నిరపేద కుటుంబాలకు తమకు తోచినంత ఆర్థిక సహాయ సహకరాలు అందిస్తామని తెలిపారు. ఆర్థిక సభ్యులు పోయిల రమేష్, దుబ్బాసి రమేష్, మాచర్ల నరహరి, తప్పెట్ల గణేష , మాచర్ల శ్రీకాంత్, కర్నాకర్, పుట్ట వెంకటేశ్‌లు ఉన్నారు.

## ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడుగా వడ్డకొండ రవీందర్


ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడుగా నియమక పత్రం అందుకుంటున్న రవీందర్

**కొండపాక, మార్చి 16, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం (ఐఎన్‌టియూసి) సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా వడ్లకొండ రవీందర్‌ను నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు మురహరి బుద్దరం నియమక పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబం నుండి వచ్చిన తనను గుర్తించి కార్మిక విభాగం బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు మంత్రులు దమోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖా, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండపాక విజయ్ కుమార్‌లకు అయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీ బలోపేతానిక కృషి చేస్తానని తెలిపారు.

## కుర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న కుర్మ సంఘం నాయకులు

**కోహేడ, మార్చి 16, ప్రభాతవార్త :**
కుర్మలకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అ సంఘం మండల అధ్యక్షులు, ఎంపిటిసిల ఫోరం ఉపాధ్యక్షులు కోనె శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో కుర్మ యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని కుర్మలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని కుర్మలకు ప్రత్యేంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి అదుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 యేండ్లు గడిచి పోతున్న కుర్మలు తీవ్ర అణిచివేతకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కుర్మలు రాజకీయంగా, విద్యా పరంగా,అర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని తెలిపారు. కుర్మలు బిసి బి-(11)లో యాదవులు బీసీ డీ-(33)లో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం కుర్మలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కుర్మ సంఘం నాయకులు చుక్క అశోక్, కూకట్ల శ్రీశైలం,ఇరు రాజయ్య, యాద అశోక్, కుమార్, దయ్యాల మహేందర్, రాజు, యాదగిరి, రాజమల్లయ్య, దయ్యాల రాజయ్య,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : అత్తు**

**సిద్దిపేట రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 8,9,12,40వ వార్డులలో శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ నాయకత్వంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు వరాల కవిత, కలీం, మంద పాండు,గోపికృష్ణ, గయాజుద్దీన్, వహాబ్, ఫయాజ్, ఇమ్రాన్, అలీ, మున్న, నవాజ్ పాల్గొన్నారు.


సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

## అమ్మ ఆదర్శ కమిటిపై అవగాహన

### - ఎంపిడిఓ సుధాకర్

**ఝరాసంగం, మార్చి 16, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటిని నిర్వహిస్తామని ఎంపిడి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులతో ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున (ఎస్సి, ఎస్టీ, బిసి, ఒక పేరెంట్) కమిటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలకు సంబంధించిన మైనర్ మరమ్మత్తులకు సంభంధించిన పనులను కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఈపీఎం బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూసారెడ్డిపల్లిలో సిసి రోడ్డుకు భూమి పూజ



బూసారెడ్డిపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**మునిపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** మండలంలోని బుసారెడ్డి పల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సవీష్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లోడి సతీష్ మాట్లాడుతూ ఎంఎన్ఆర్ఈజిఎస్ పథకంలో మంజూరైన నిధులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచనల మేరకు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి, మల్లికార్జున్‌పల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకట్ రాములు, రాంశెట్టి, పంచాయితి కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**చేర్యాల,మార్చి 16, ప్రభాతవార్త** ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

### -గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



**నాగల్‌గిద్ద, మార్చి 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని షాపూర్, వల్లూర్, గొందిగామ, నాగలగిద్ద గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డిని గ్రామ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు గుండేరావు పాటిల్, అనిల్ పాటిల్, ప్రభాకర్‌రెడ్డి, నారాయణ జాదవ్, శ్రీకాంత్‌స్వామి, సంజుపాటిల్, సచిన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

### వికాస్ గ్రామర్ స్కూల్లో ఉచితంగా యోగా శిక్షణ తరగతులు

**చేర్యాల,మార్చి 16, ప్రభాతవార్త** చేర్యాల పట్టణంలోని వికాస్ గ్రామర్ స్కూల్లో ఉచిత ఆనంద యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మంతపురి చంద్రమౌళి, బూనాద్రి కిషన్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాస మహర్షి యోగా సొసైటి సిద్దిపేట వారి సహకారంతో సేవా భారతి చేర్యాల వారి ఆధ్వర ంలో యెగా గురువు జాతీయ అవార్డు గ్రహిత తెలంగాణ యోగా సన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తోట సతీష్ సోమవారం నుండి వారం రోజుల పాటు వికాస్ గ్రామర్ స్కూల్లో సాయంత్రం 5.30 నిమిషాల నుండి 6.30ల వరకు ఈ తరగతులు నిర్వహిస్తునట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరా రు. పూర్తి సమాచారం మేరకు 9866503841,89854428 90 నంబర్లకు కాల్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

### శ్రీకర్ సీడ్స్ వారి ఎస్ఎస్ మొక్కజోన్న క్షేత్ర పరిశీలన



మొక్కజోన్న పంట వేసిన రైతుకు గిఫ్ట్‌ను అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్,మార్చి16 ప్రభాతవార్త** శ్రీకర్ సీడ్స్ వారి ఎస్ఎస్ విలాస్ మొక్కజోన్న పంటతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని శ్రీకర్ సీడ్స్ ఏరియా మేనేజర్ భరత్ అన్నారు.రాయపోల్ మండల కేంద్రంలో రైతు గడ్డమీది భాస్కర్ వేసిన శ్రీకర్ సీడ్స్ మొక్కజోన్న పంటను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎస్ఎస్ విలాస్ హైబ్రిడ్ రకం ఎటువంటిపరిస్థితులలోనైనా చీడపీడలను, వైరస్‌ను తట్టుకొని ఎకరాకు 42 నుండి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు.ఈ రకం సీడ్ పొడువైనా లావైనా కండెలు కలిగి చివరి వరకు గింజలు కలిగి ఉంటుందని, వేర్లు బాగా భూమిలోకి చొచ్చుకొని పోయి మొక్కజోన్న చెను గాలి వానలకు పడిపోకుండా దృఢంగా ఉంటుందని తెలిపారు.రైతులు శ్రీకర్‌సీడ్స్ మొక్కజోన్న పంటను వేసి అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో ఏరియా డిస్ట్రిబ్యూటర్, శ్రీ యాదాద్రి ట్రెడర్స్ ఎల్లేష్,స్వామి, కంపెనీ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు

### మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**గజ్వేల్ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన ములుగు రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు బాకి స్వామి, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎండి.కరీం, పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, మాదాడి వినయ్‌రెడ్డి, గడ్డమీది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో కరాటే నేర్చుకోవడం అమ్మాయిలకు ఎంతో అవసరం

### -జిల్లా స్థాయి కరాటే బెల్ట్ ఎగ్జామ్ నిర్వహణ



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కరాటే బెల్ట్‌లను ప్రధానం చేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి16 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో శనివారం రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ ఎగ్జామ్‌ను నిర్వహించినట్లు కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బెల్ట్ ఎగ్జామ్‌కు చీఫ్ ఎగ్జామినర్‌గా రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు, కరాటే సీనియర్ మాస్టర్ నగేష్ మాస్టర్, అబ్జర్వర్‌గా విద్యాసాగర్‌లు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కరాటే బెల్ట్ ఎగ్జామ్‌లో సుమారు వంద మంది విద్యార్థులు వివిధ మండలాల నుండి వచ్చినట్లు వివరించారు. ఈ బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పసుపు బెల్ట్ విభాగంగా హార్దిక్, సాయిచరణ్, ఆరెంజ్ బెల్ట్ విభాగంలో చిన్మయి, సుదీష్, సుధాన్స్, హనీష్, గ్రీన్ బెల్ట్ విభాగంలో సాన్విక, జాన్, బ్లూ బెల్ట్ విభాగంలో సరేనా, తన్వి, శ్రీవర్ధన్, ప్రణయ్, విక్రమ్, శ్రీరామ్, భగవాన్, పర్పుల్ బెల్ట్ విభాగంలో జయశ్రీ, సుహానికి, పృత్విక, షోలోమ్ రాజ్, బ్రౌన్ 4 బెల్ట్ విభాగంలో విహాన్, నిశ్విత, కార్తీక్, సహస్ర వర్మ, బ్రైన్ 3 బెల్ట్ విభాగంలో సాన్విక, బ్రౌన్ 2 బెల్ట్ విభాగంలో యశ్వత, జాన్సీ, రూత్విక్, బ్రౌన్ 1 బెల్ట్ విభాగంలో విద్యాదర్‌లు ఉత్తీర్ణత సాధించిన వారు తెలిపారు. ఈ బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కరాటే మాస్టర్ నగేష్ మాస్టర్ బెల్ట్‌లు ప్రధానంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కరాటే నేర్చుకోవడం అమ్మాయిలకు ఎంతో అవసరమన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతారని తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మ రక్షణ ప్రోగ్రామ్‌లో 173 ప్రభుత్వ పాటశాలల్లో విద్యార్థినిలకు అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్, విశిష్టరాజు, మనివర్ధన్, సోనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే



డీసిఎంఎస్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని సుభాష్‌గంజ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన డిసిఎంఎస్ కాంప్లెక్స్‌ను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ ఆగమ సాయి చరణ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రైతులు, ప్రజలకు ఉపయోగానికై 1 కోటి 20 లక్షల రూపాలయతో 20 దుకాణాలతో కాంప్లెక్స్ నిర్మించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, న్యాల్‌కల్ మండల జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, ఝరాసంగం, జహీరాబాద్, కోహిర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేవం, తట్టు నారాయణ, నర్సింలు, సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ ఆలయ కమిటి చైర్మన్ వెంకటేవం, నర్సింహాగౌడ్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, నాయకులు వైజ్యనాథ్, శ్రీకాంత్‌రెడ్డి, రంగా అరుణ్, శివప్పలతో పాటు న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఎంజి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు అశోక్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం పైనే ప్రధానంగా దృష్టి పెట్టాం

### -రాష్ట్ర స్థాయి బృందంతో త్వరలో శివ్వంపేటలో పర్యటిస్తాం

### -కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి



మాట్లాడుతున్న కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి

**శివ్వంపేట, మార్చి16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం పైనే తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందని, వాటిని శాశ్వంతంగా పరిష్కరిచేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం సాయంత్రం జిల్లాలోని శివ్వంపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. వివిధ గ్రామాల్లో ఉన్న వివాదాస్పద భూములు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి వివరాలను తహశీల్దార్ శ్రీనివాసచారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఏటీఎంగా మారిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అసలైన రైతులకు అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులను గుర్తించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొంతాన్‌పల్లి సికింద్లాపూర్, నవాబుపేట్‌లతో పాటు పలు గ్రామాల్లో భూ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు తాము గుర్తించామన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో బృందంతో శివ్వంపేటలో పర్యటించి వాస్తవాలు వెలుగులోకి తీసుకొస్తామన్నారు. అవినీతికి పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కె. సుదర్శన్‌గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు పులిమామిడి నవీన్‌గుప్త, చింతల కరుణాకర్‌రెడ్డి, నాయకులు జంగం వెంకటేష్, కె. శ్రీనివాస్‌గౌడ్, రమేష్ గౌడ్, తిరుపతి రాథోడ్, కృష్ణాగౌడ్, గౌరీశంకర్, వారాల గణేష్ ఉన్నారు.

## అభివృద్ధి పనులకు కార్పొరేటర్ శ్రీకారం

### -రూ.64లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, మార్చి 16, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో 64 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు నిర్వహించేందుకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శనివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ కాలనీ రైల్వే ట్రాక్, సండే మార్కెట్‌ల నుంచి హిందూ స్మశాన వాటికలో, స్మశాన వాటిక నుంచి షాపింగ్ సెంటర్ వరకు డివైడర్ పనుల నిర్మాణానికి, పోల్స్, లైటింగ్‌ల కొరకు 36 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు, సండే మార్కెట్ 7వ బ్లాక్‌లో 28లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు అయినట్లు పేర్కొన్నారు. కాలనీలో ఆయా అభివృద్ధి పనుల నిర్మాణానికి అదికారులు, కాలనీ వాసులతో కలిసి పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రామచంద్రాపురం గ్రామం విదునయత్ దీపాల అలంకరణతో వెలుగులు చిమ్మడం ఖాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, విద్యుత్ ఏఈ లిఖిత, నాగరాజు, తొంట నర్సింహా, బైకాన్ నవీన్, మల్లేష్, ఒగ్గు రాజు, ఎరుకల సత్యనారాయణ, శేఖర్, చంద్రకళ, సంకు స్వామి, రవి, సిఎం మల్లేష్, చాకలి నర్సింహా, మంగలి మాణయ్య, కృష్ణ, ప్రభు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

**తొగుట, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోచయ్య తన అనుచరులతో కలిసి శనివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో ఈ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన పోచయ్యకు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి

**కొండపాక, మార్చి 16, ప్రభాతవార్త** కొండపాక మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కూలిపోయిన పాత హస్టల్‌ను పరిశీలించి అయన మాట్లాడుతూ కిరాయి భవనంలో నడుస్తున్న ఎస్సీ హస్టల్‌లో 100 మంది విద్యార్థులున్నారని, వారికి రెండు రూంలు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాత హస్టల్ భవనాన్ని కూల్చివేత అదే స్థలంలో నూతనంగా మరో కొత్త భవనం నిర్మించాలని కోరారు. అయన వెంట మండల కార్యదర్శి వినోద్, గణేష్, రమెష్, సురేష్, స్వామి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



కొండపాకలో విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## పుస్తక పఠనంతో మేధోశక్తి పెంచుకోవచ్చు

### -ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి



బహిలంపూర్‌లో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న లింగారెడ్డి

**ములుగు, మార్చి 16 (ప్రభాతవార్త):** పుస్తక పఠనంతో మేధోశక్తి పరిజ్ఞానాన్ని పెంచుకోవచ్చని ములుగు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి అన్నారు. శనివారం ములుగు మండలం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బహిలంపూర్ గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుసనతక పఠనాన్ని పెంపొందించుకోవడం కోసం గ్రంథాలయాలు తోడ్పడుతాయని తెలిపారు. విద్యార్థులతో పాటు చదువుకున్న ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం వల్ల వారి మేధోశక్తి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం సమయం దొరికినప్పుడల్లా ఫోన్‌లకు అంకితమవుతున్న ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడానికి కొంత సమయం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధికారి సబిత, పంచాయతీ కార్యదర్శి రాజు, కనకయ్య, దయాకర్‌రెడ్డి, గోపాల్, నర్సింలు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిల పాపయ్య ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కటుంబీకులను మాజీ ఎమ్మె ల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన వెంట పార్టీ శ్రేణులు పాకాల మహిపా ల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, సంజీవ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దీటి రాజు, శేఖర్‌బాబు, శంకర్ తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



సిసి రోడ్ల నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తున్న కొమ్మూరి

**చేర్యాల,మార్చి 16, ప్రభాతవార్త** చేర్యాల మున్సిపాలిటి 5వ వార్డు బీడికాలనీలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆవార్డు కౌన్సిలర్ నరేందర్‌తో కలిసి సిసి రోడ్ల నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బనుక శివరాజ్, చేర్యాల మున్సిపాలిటి కౌన్సిలర్ లింగం, తుమ్మలపల్లి లీల నాయకులు మంచాల చిరంజీవులు, పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, వెలుగల శ్రీనివాస్, అల్లం శ్రీను, అంబాల శ్రీను, దామోదర్, సన్నీ, ముస్త్యాల యాదగిరి, ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, పాల లక్ష్మినారాయణ,ఆవుశర్ల యాదయ్య,బుడిగే రమేష్, పచ్చిమడ్ల వెంకటయ్య, తడక లింగం, బండి బుచ్చిరాములు, వెలగల దుర్గయ్య, ప్రసాద్, కాఆ, కాటం మల్లేశం, కాటం శ్రీనివాస్, నాగుల వెంకటేశం, చందు, వెంకటేశం పాల్గొనగా కొమురవెల్లి దేవస్దానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో పద్మశాలి పట్టణ అధ్యక్షు లు దూడం వెంకటేశం, జిల్లా పిఆర్ఓ గోనె కిషన్ రావు, ఉపాధ్యాక్షులు గోనె బిక్షపతి, తౌట రవీందర్‌లు కాంగ్రేస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

## రాయపోల్ మండలంలో చెరుకుశ్రీనివాస్‌రెడ్డి పర్యటన



సయ్యద్‌నగర్ వద్ద కెనాల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**రాయపోల్,మార్చి16 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని సయ్యద్‌నగర్,అంకిరెడ్డిపల్లి,వడ్డేపల్లి గ్రామాలలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.సయ్యద్‌నగర్‌లో అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా మహిళ భవన నిర్మాణానికి, అంకిరెడ్డిపల్లిలో అంసపూర్తిగా ఉన్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణపనులకు అదే విధంగా వడ్డేపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.అంతకుముందు సయ్యద్‌నగర్ వద్ద టెంకంపేట, కొత్తపల్లి, చిన్నమాసాన్‌పల్లి గ్రామాల చెరువులకు వెళ్లేకెనాల్ పనులను పరిశీలించి చెరువులను తొందరగా నింపి రైతులను ఆదుకోవాలని అధికారులకు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ గొల్లపల్లి కనకయ్యయాదవ్,లక్ష్మారెడ్డి, మహేష్‌యాదవ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

### ఉత్తమ క్రీడాకారులను అభినందించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



ఉత్తమ క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 16, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు అథ్లెటిక్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో జాతీయ. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో పాల్గొని రాణించిన విద్యార్థులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం అభినందించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడలలో పాల్గొన్న యు.వర్ష(ఖో-ఖో) ఇంటర్ డిస్టక్ లెవల్, విష్ణువర్దన్ 400 మీటర్స్ రన్నింగ్ డిస్టిక్ సెకండ్ ప్లేస్, వెన్నెల జావలిన్‌త్రో రాష్ట్రస్థాయి, కబడ్డీ ఇంటర్ డిస్టిక్ లెవెల్ పార్టిషిపేషన్ నందు, హై జంపు జాతీయ స్థాయి రమేష్, షాట్‌పుట్ జాతీయస్థాయి వెంకటేశ్వర్లు, జావలిన్ త్రో రాష్ట్ర స్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబర్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం,ఉపాధ్యాయులు, పీఈటీ వెంకటరెడ్డి, ఎర్త్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొమురవెల్లిలో ఎస్‌బిఐ బ్యాంకు సేవలు



ఎస్‌బిఐ ఏజీఎం అరుణజ్యోతిని ఆశీర్వాదిస్తున్న అర్చకులు

**కొమురవెల్లి, మార్చి 16, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండల ప్రజలతో పాటు ఉద్యోగులు, మల్లన్న భక్తుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని కొమురవెల్లిలో త్వరలోనే ఎస్‌బిఐ బ్యాంకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఎస్‌బిఐ అధ్వర్యంలో మండల కేంద్రంలో తర్వలోనే నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శనివారం ఎస్‌బిఐ ఏజీఎం అరుణ్‌జ్యోతి బ్రాంచ్ ఏర్పాటు చేసే భవనాన్ని పరిశీలించారు. త్వరలోనే ఎస్‌బిఐ నూతన బ్రాంచ్‌తో పాటు ఎటిఎంను భక్తుల, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరుగుతుందని అమె తెలిపారు. ఏజీఎం అరుణ్‌జ్యోతి, మేనేజర్ సంతోష్ యాదవ్‌లను దేవాలయ అర్చకులు స్వామి వారి అశీర్వాదం అందించారు. దేవాలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఈవో బాలాజీ తదితరులు ఏజీఎం అరుణ్‌జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 51 వేల విరాళం



చాకరిమెట్ల ఆలయానికి విరాళం అందజేస్తున్న పిట్ల సత్యనారాయణ

**శివ్వంపేట, మార్చి16 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం శాశ్వత నిత్యాన్నధాన పథకానికి మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన పిట్ల సత్యనారాయణ (జేసీబీ), ఆయన సతీమణి మమతు, వారి కూతుర్లు వైష్ణవి, కావ్య, కుమారుడు సాత్విక్‌లతో కలిసి 51 వేల రూపాయల విరాళాన్ని దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మకు అందజేయడం జరిగింది. అంతకుముందు దేవస్థానంలో పిట్ల సత్యనారాయణ కుటుంబం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.